- అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు డీప్‌ఫేక్ సెగ
- రోడ్డుపై కేరళ గవర్నర్ ఆరిఫ్‌మహ్మద్ ధర్నా
- సడెన్‌గా బరువు తగ్గడం క్యాన్సర్‌కు సంకేతం!
- సోమనాథ్ ట్రస్టు భూముల్లో గుడిసెల కూల్చివేత
- మరాఠా రిజర్వేషన్లపై దిగొచ్చిన మహా సర్కారు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



భళా బోపన్న
ఆస్ట్రేలియా ఓపెన్ డబుల్స్ టైటిల్ కైవసం
ఫైనల్లో ఇటలీ జంటపై జయభేరీ
మహిళల సింగిల్స్ క్వీన్ సబలెంక › 14

ఆదివారం SUNDAY 28.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 213 ‖ వెల (Price) రూ.8.00 | తదియ

ఆదివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-09. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: తదియ మర్నాడు ఉదయం 6-11 వరకు. నక్షత్రం: మఖ పగలు 3-53 వరకు. వర్జ్యం: రాత్రి 12-55 నుంచి రాత్రి 2-43 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-43 నుంచి రాత్రి 6-07 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-37 నుంచి సాయంత్రం 5-22 వరకు. అమృతకాలం: పగలు 1-11 నుంచి పగలు 2-58.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

## • పల్లిరైతు పరేషాన్!



ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటకు మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ పల్లిరైతులు రోడ్డెక్కారు. వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై నిండా ముంచుతున్నారని, కమీషన్ పేరిట 5 శాతం కట్ చేస్తున్నారని తీవ్ర ఆవేదన చెందారు. మద్దతు ధర చెల్లించి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం వికారాబాద్ జిల్లా పరిగిలోని జాతీయ రహదారిపై రెండుగంటల పాటు బైఠాయించారు. మద్దతు ధర దక్కకుంటే తమకు ఉరే గతి అని నిరసన తెలిపారు. న్యాయం జరిగేదాకా కదిలేది లేదని భీష్మించారు.

## • కబ్జాలు నిజమే!




బాలాపూర్ మండల పరిధి కుర్మల్‌గూడ సర్వే నంబర్ 46లో కబ్జాలు నిజమేనని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ప్రభుత్వ స్థలమే అని బోర్డులు పెట్టారు.

## • నారుమడిని తడిపేందుకు నీళ్ల ట్రాక్టర్!



పదేండ్లపాటు పచ్చని పంట పొలాలతో విలసిల్లిన కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ఆయకట్టు ఇప్పుడు బీడువారే పరిస్థితి ఏర్పడింది. సాగర్‌లో నీరున్నా చివరిదాకా అందక నారు ఎండిపోతున్నది. దీంతో రైతులు ట్రాక్టర్లలో నీళ్లు తెచ్చుకొని నారుమడిని కాపాడుకొంటున్నారు. నిజాంసాగర్ జీరో డిస్ట్రిబ్యూటరీ కింద హసన్‌పల్లి గ్రామానికి చెందిన 250 ఎకరాల ఆయకట్టులో ఇదే పరిస్థితి నెలకొనడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు.

# మీకు ఓటేస్తే.. చెప్పుదెబ్బలా?

సాయం అందలేదని రైతులు అడిగితే కొడతారా?

> కాంగ్రెస్ సర్కారు గత ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకొన్నది. ఎన్నికల హామీలు ఎగ్గొట్టాలనే ప్రయత్నం చేస్తున్నది. ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోగా అమలు చేసి తీరాల్సిందే.
> -హరీశ్‌రావు

## హామీలపై ప్రశ్నిస్తే ఎదురుదాడులకు దిగుతారా?: జగదీశ్‌రెడ్డి

- ఎన్నికల్లో గెలుపు కోసమే కాంగ్రెస్ 420 హామీలు
- అసెంబ్లీ ఎన్నికల పొరపాట్లను సరిదిద్దుకుందాం
- లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ విజయఢంకా మోగిద్దాం
- 10 రోజుల్లో ప్రజల్లోకి కేసీఆర్: మాజీ మంత్రి జగదీశ్
- అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన: హరీశ్‌రావు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలది ఫెవికాల్ బంధం: కేటీఆర్
- ఎనీటైం కార్యకర్తలకు అండగా ఉంటాం: నిరంజన్‌రెడ్డి
- పార్లమెంట్‌లో తెలంగాణ గళం బీఆర్‌ఎస్సే: దేశపతి
- ఐదు జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గ సమావేశాలు



నల్లగొండ ప్రతినిధి, జనవరి 27 (నమస్తే తెలంగాణ): రైతుబంధు గురించి ప్రశ్నించిన రైతులను చెప్పుతో కొడతామనడం దుర్మార్గమని, చెప్పులతో కొట్టించుకునేందుకే ప్రజలు ఓట్లు వేశారా? అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం సాధ్యం కాదని తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ నెపాన్ని కేసీఆర్‌పై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల › 2వ పేజీలో

## ఫిబ్రవరి 1న కేసీఆర్ ప్రమాణం? › 2



## నరకం చూస్తున్నాం!

- ఇంటి అద్దెలు కూడా కట్టలేకపోతున్నాం.. గిరాకీ లేక ఈఎంఐలు చెల్లించడం లేదు
- కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారు.. మీరే ఏదైనా చేయాలి.. ఆదుకోవాలి
- ఆటో ఎక్కిన కేటీఆర్ ఎదుట సమస్యలు ఏకరువు పెట్టిన డ్రైవర్ రమేశ్
- పార్టీ అండగా ఉంటుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భరోసా

› 2



శనివారం సచివాలయంలో బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమశాఖలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు పొన్నం, సీతక్క

# రాష్ట్రంలో కులగణన

- నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్
- గురుకులాల సొంత భవనాలకు స్థలాల గుర్తింపు
- గ్రీన్‌చానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు
- తులం బంగారానికి బడ్జెట్ ఎంతో అంచనా వేయాలి

బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): ఎన్నికల హామీ మేరకు త్వరలోనే రాష్ట్రంలో కులగణన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల హామీకి తాము కట్టుబడి ఉన్నామని, కులగణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమశాఖలపై శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, కొనసాగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని, వాటికి సొంత భవనాలను నిర్మించేందుకు స్థలాలను గుర్తించడంతోపాటు ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మొటిక్ చార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని, గ్రీన్ చానల్ ద్వారా చెల్లింపులు జరగాలని దిశానిర్దేశం చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను మరింత సమర్థంగా అమలుచేయాలని సీఎం › 10వ పేజీలో

## 'కాళేశ్వరం'పై నిపుణుల కమిటీ

- మూడు బరాజ్‌లపై అధ్యయనం.. నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు
- కృష్ణాజలాలు, ప్రాజెక్టులపై త్వరలో అఖిలపక్షం.. ఇరిగేషన్‌పై సమీక్షలో సీఎం రేవంత్
- కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించలేదన్న అధికారులు

› 10



వీసీల నియామకాలకు
### దరఖాస్తులు
వచ్చేనెల 12 వరకు స్వీకరణకు అవకాశం
ఉన్నత విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల
› 8




120 ఖరీదైన వాచీలు
50 ఆస్తుల పత్రాలు
విలువ దాదాపు 5 కోట్లు
హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణకు బినామీలు
ఏసీబీ రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెల్లడి
› 11



ఎన్డీయే గూటికి
### నితీశ్‌కుమార్!
బీజేపీతో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు
నేడు పార్టీ ఎమ్మెల్యేలతో బీహార్ సీఎం సమావేశం
అనంతరం రాజీనామా!
› 7



ఒక్కో ఎమ్మెల్యేకు
### రూ.25 కోట్లు
బీజేపీ ఇచ్చిన ఆఫర్‌ను మా వాళ్లు తిరస్కరించారు
నా అరెస్ట్ ప్లాన్ ప్రభుత్వాన్ని కూల్చేయడానికే: కేజ్రీవాల్
› 7






# గడ్డికోసినా షాకే!

## కమర్షియల్ విద్యుత్తు కనెక్షన్ తీసుకోవాల్సిందే

- గడ్డికోత యంత్రం ఉన్న రైతులపై విద్యుత్తు అధికారుల ఒత్తిడి
- లేదంటే జరిమానా తప్పదని హెచ్చరిక.. లబోదిబోమంటున్న రైతన్నలు
- మహేశ్వరం సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆగ్రహం

చుట్టుపక్కల అన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లే ఉండటంతో తన రెండు బర్రెలను మేపేందుకు హైదరాబాద్ శివారులోని ఓ రైతు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇలాగైతే లాభంలేదని తన పొలంలోనే రెండుమడుల్లో పచ్చిగడ్డి వేశాడు. ఆ గడ్డిని బర్రెలు తినేందుకు వీలుగా చిన్నచిన్న ముక్కలుగా చేసేందుకు ఓ యంత్రం తెచ్చుకుని పశువుల కొట్టం దగ్గర్లోనే పెట్టుకొన్నాడు. అదే ఇప్పడతడి పాలిట శాపంగా మారింది.

*పొలాల్లో యంత్రాలు ఉన్న ప్రతి ఒక్కరూ కమర్షియల్ కరెంట్ కనెక్షన్ తీసుకోవాల్సిందేనంటూ టీఎస్‌ఎస్పీడీసీఎల్ అధికారులు ఆదేశాలు జారీచేశారు. లేదంటే జరిమానా తప్పదని హెచ్చరిస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.* › 10

ర్యాంకులను నిర్ణయించేది
### ఎనిమిది ప్రశ్నలే!
మధ్యస్థంగా పేపర్-1 (బీఈ/బీటెక్) ప్రశ్నాపత్రం
జేఈఈ మెయిన్స్ ప్రారంభం
› 11



టీఎస్ ఎప్‌సెట్ కన్వీనర్‌గా
### డీన్‌కుమార్
ఐసెట్‌కు నర్సింహాచారి, ఎడ్‌సెట్‌కు మృణాళిని
మరో నాలుగు సెట్స్‌కూ కన్వీనర్ల నియామకం
› 8



# ఔషధవనం అంతర్ధానం!

## రాడార్ కేంద్రంతో విలువైన మొక్కలు మాయం

**147** ఔషధ జాతుల మొక్కలు గుర్తింపు

- వందల జాతులకు నెలవు వికారాబాద్ అడవులు
- వందల రోగాలకు ఇక్కడి మూలికలతో వైద్యం
- అడవి కింద 173 మిలియన్ టన్నుల సున్నపురాయి
- రాడార్ కేంద్రంతో ఈ సంపదంతా మట్టిపాలే
- ప్రకృతి సంపద కాపాడుకునేందుకు స్థానికుల పోరు




హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం వికారాబాద్ సమీపంలోని దామగుండంలో నిర్మించతలపెట్టిన వీఎల్‌ఎఫ్ రాడార్ కేంద్రం పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తుందని స్థానికులు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా దేశంలోనే అత్యంత అరుదైన ఔషధ మొక్కలు అంతర్ధానమయ్యే ప్రమాదం ఉన్నదని చెప్తున్నారు. తమ ప్రకృతి సంపదను కాపాడుకొనేందుకు ఇప్పటికే పోరుబాట పట్టిన స్థానిక ప్రజలు, దామగుండం అటవీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వికారాబాద్‌లో ఆదివారం చర్చావేదికను ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలోనే తమ భవిష్యత్తు కార్యాచరణను › 12వ పేజీలో